2672

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

సంపాదకుడు: విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి

సంపుటము 11 రాజమహేంద్రవరము 16-7-1988 1-8-1988 సంచికలు 18, 19

— ఈ సంచికలో —

రాబోవు సంచికలో :— కవిగారు—బిల్హణీయము, తెలుగుతల్లి. పాలగుమ్మి పద్మరాజు పడవ ప్రయాణము, మంతెనవారి సాహిత్య సాధన, అవధాన వికాసము మొదలైనవి ఉంటాయి.

1, 16 తేదీలలో ప్రచురింపబడును.

చందా : సంవత్సరమునకు రు. 12.00. విడిప్రతి 60 పై.
అర్ధసంవత్సరమునకు రు. 6.50.

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

సంపాదకుడు · విద్వాన్ ఖులుసు సీతారామశాస్త్రి

Retired Telugu Lecturer, V. T. J. College, Rajahmundry.

చిన్నయబ్రహ్మకవి దర్శనం

కతిపయ కావ్యసమాలోచన

—శ్రీ కపిలవాయి లింగమూర్తి

రాజశేఖరుడు కావ్యమీమాంసలో శాస్త్రకవి కావ్యకవి ఉభయకవి అని కవులను మూడు విధాలుగా విభజించినాడు. అప్పకవి వాచికరాచికాది భేదాలతో ఏడు విధాలుగా చెప్పినాడు. కానీ వీటిలో ఎవరుగూడా భక్తకవులను చారిత్రకకవులను గుర్తించి విడదీయలేదు. వీరు కావ్యకవులలోనే చేరినా వీరి పంథా వేరు. కావ్యకవులు అష్టాదశవర్ణనలకు ప్రాముఖ్యమిస్తే భక్తకవులు దేవతావర్ణనలకు, మరియు చారిత్రకకవులు చరిత్ర సంఘటనలకు ప్రాముఖ్యమిస్తారు.

ఆంధ్రకవులలో పోతనగారు భక్తకవి మలనాటి వీరచరిత్రతో శ్రీనాథుని చారిత్రక కవిగా అంగీకరించవచ్చు. చిన్నయ బ్రహ్మకవిగారిలో ఈ యిరువురు కవుల లక్షణాలు మేళవించి ఉన్నవి అందుచేత ఆయన భక్తకవిశిఖామణియేగాక వేమన-*కబీరు-మీరా వంటి చారిత్రక వ్యక్తుల* జీవితాలు కావ్యీకరించి చారిత్రకకవిశేఖరుడు అయినాడు.

కల్పనాకథలు కృత్రిమ రత్నము లాద్యసత్కథల్ వానిపుట్టు వజ్రము లని రామరాజభూషణుని మాట. ఈ కవి కల్పనరచనలకు పురాణాలలోని ప్రాగంశలను స్వీకరించలేదు. భారతరత్నగర్భ లోని జాతిరత్నం చిన్నమని వానిని అకల్పకల్పనలతో పొదపెట్టినాడు.

ఏదేశ మేగినా – ఎందుకాలిడినా పొగడరా! నీతల్లి భూమి భారతిని. నిలుపరా నీజాతి నిండుగౌరవము అని సురవాడ జాతికి ఒకలక్ష్యాన్ని చూపి ఒకమార్గాన్ని ఉద్బోధించినాడు. ఈకవిగారామార్గంలో నడిచి తన రచనలలో మాతృభక్తి, జాతిగౌరవం, భారతీయకుటుంబ జీవనం, పుణ్యక్షేత్రకథనం, శివభక్తి, ఆత్మనివేదనం, కావ్యనాయక వైశిష్ట్యం వర్ణనాంశాలుగా పెట్టుకున్నారు.

లాక్షణికులు కవిత కాంతోపదేశాలు రెండు ప్రయోజనాలుగా చెప్పినారుకాని *ఆనందం పేర క్రొంగారాన్ని అతిమేలంగా* వర్ణించి పవిత్రమైన భారతనారీమణుల అంగాంగ ప్రదర్శనచేయటం తీయని అభిమతంగాదు అందుచేత తనకృతులలో ఆ అవకాశమున్నా కావ్యనాయికల అందచందాలు వర్ణించలుగా అంతఃపురాలలో పెంచి తన కావ్యాల పవిత్రతకు ప్రయోజనంగా పెట్టుకున్నారు.

శ్రీనాథాదులు తమ కావ్యాలను నరాంకితం చేయగా పోతనవంటివారు మహేశ్వరాధనుల నిరసించి నారాయణునికి కృతులనిచ్చినారు ఈవిషయంలో గూడా ఈ కవి ప్రాక్తనమార్గాన్నవలంబించి తనకృతులను తన పురుషుల చెన్నకొని వారిచేత కైవల్యదైవాలకు వాని సమర్పింపజేసి కృతి సమర్పణంలో ఉభయ ప్రయోజనాలను సాధించినారు.

చిన్నయబ్రహ్మకవిగారు బహు బిరుద విరాజితుడు. మధురకవి కవితాభూషణ న్యాయ వేదాంత విద్యాప్రవీణ, ఉపన్యాస సుధాకర, కవితాకళానిధి, అభినవ పోతన, భక్తకవి శిఖామణి, కవితావాచస్పతి *- ఇవి ఆయన కప్పటప్పటంభించిన* బిరుదులు. ఇవి ఆయన ప్రతిభను ఎలుగెత్తి చాటుతున్నవి. ఇక ఈయన కావ్యాల

ఈశ్వరుడికు రామానందంలోని ద్వితీయాశ్వాసంలో కబీరుతో వివిధమతస్థులంతను ప్రాణులను గురించి చెప్పిన సందర్భంలో కనిపిస్తుంది.

చిన్నయ బ్రహ్మగారి కవి గురుభక్తి ప్రశంసనీయమైనది. తమ కావ్యాలలో విద్యాగురువులైన గురువులను ఇంత విపులంగా కీర్తించినవారు అరుదు. వేమనగారి గురువు శ్రీ రామాచార్యుడు. కబీరుగారి గురువు రామానందుడు. ద్వారకాతిరుమల శతకాలు అన్ని కలియుగ గురువుల పేర్లను ఉంచటం, అంతకంటే రామానంద కావ్యాన్ని తమ గురువుగారైన శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారికి అంకితమీయటం ఈ కవిగారి గురుభక్తికి తార్కాణాలు.

జటావల్లభుల పురుషోత్తంగారు అర్షధర్మధూరీణ బిరుదాంచితుడు కనుక వారి శిష్యులైన వీరు అర్షమత ప్రతిపాదకమైన ఆ కావ్యాన్ని వారికి అంకితమీయటం అర్హమైన భక్తికి ఉదాహరణం.

గురుస్మరణ తరువాత చెప్పవలసింది. ప్రాతస్మరణీయులైన కొండూరి వారి సంస్మరణ. కొండూరి వీరరాఘవాచార్యులుగారు శ్రీవైష్ణవ వంశంలో ఒక మహాపురుషుడు. దార్శనికులు. ఎందరికో గురుస్థానీయులు. కనుక సమకాలీనులైన వారిని స్మరించటం కవిగారి వినయ విధేయతలకు నిదర్శనం కాక అది వారి కావ్యాలలోని ఔన్నత్యానికి సూచనగా కూడా నిలుస్తుంది.

కవిగారికి గల జాతీయాభిమానం ప్రస్ఫుటం. విశ్వదాభిరామంలో అభిరామాచార్యుడు శిల్ప సంప్రదాయజ్ఞుడు. ఆచార్య నాగార్జునుడు పెందోటలోని ఒక శిల్పి బ్రాహ్మణుని కుమారుడు కనుక ఆ కథకు అర్థవంతం చేకూర్చే ఆదర్శాన్ని ఉపదేశించటం జాతీయాభిమానాన్ని చాటుతుంది. అంతేకాక రామానందంలో ధర్మయ్య శిల్పి, మీరా మనోహారంలో కృష్ణాలయం కట్టిన కళ్యాణచంద్ర శిల్పులు, కవి బ్రహ్మలో నాచనసోమునికి ఆలయం కట్టిన భాస్కరాచార్యుడు, ఆచార్య నాగార్జునలో పెందోట శిల్పులు ఈయన కళాభిమానానికి దాఖలాలుగా నిలిచిన మూర్తులు.

భారత నారీమణులపై ఈయనకుగల అభిమానం సాటిలేనిది. నాయికలు తమ భర్తలను పతిసేవ చేస్తూ సంసారాలను దిద్దుకుంటూ కడదాకా ఉండవలెనని ఈయన కోరిక. విశ్వదాభిరామంలోని రాణి నరసమాంబగారికి అభిరాముని తల్లి కామాక్షీదేవి వివరించిన మార్కండేయప్రోక్త పాతివ్రత్య ధర్మాలు, మీరామనోహారంలో ఆమె రమణి అనే గయ్యాళికి చేసిన హితబోధ ఇందుకు దృష్టాంతాలుగా చెప్పవచ్చు.

స్త్రీని కేవలం [illegible] చూడటం ఆయన అభిమతం కాదు. ఈనాడు కూడా సంఘంలో తమ స్థానాన్ని అన్వేషిస్తున్నారు. కాబట్టి కారంతరికి కనువిప్పుగా తన కావ్యాలలో అవసరం ఉన్నా లేకున్నా ఒక గణికను ప్రవేశపెట్టి ఆమెకు హితవు చెప్పినాడు. విశ్వదాభిరామంలో వేమన మనోరమను, రామానందంలో కబీరు మీనాక్షికి, కవిబ్రహ్మలో తిక్కన రాజనర్తకికి, నాదబ్రహ్మలో త్యాగరాజు పద్మావతికి, ఆచార్యనాగార్జునుడు సుహాసినికి చేసిన ఉపదేశాలు ఇందుకు నిదర్శనాలు.

అట్లని ఈ కవి శృంగార విముఖుడు కాడు. ఈయన వర్ణించినది కామపు శరీరగతమైన బాహ్య శృంగారం కాదు. అది ఉదాత్తమైన దాంపత్య శృంగారం. అది మనకు విశ్వదాభిరామంలో కామాక్షీ అభిరామాచార్యుల, రామానందంలో కబీరు కమలల, త్రివేణిలో భానుమతి భర్తృహరుల సంసారాలలో దర్శనమిస్తుంది.[22]

ఈ సందర్భంలోనే ఒకమాట - తమ కావ్యాలలో గురువులను తల్లిదండ్రులను పెంచినవారిని స్మరించినవారున్నారుగాని భార్య సహకారాన్ని స్మరించినవారు లేరు. ప్రాచీన కవులలో అట్టి వాడు అజ్జరపు పేరయలింగం ఒకడు కనిపిస్తున్నాడు. భార్య పురుషుని అర్ధాంగి కాబట్టి ఆమె లేకుంటే అతనికి కార్యాధికారం లేదు. అందుచేత ఆమె జోక్యం ఉన్నా లేకున్నా పురుషుడు చేసే ప్రతిపనిలో ఆమెది సగం పాత్ర ఉన్నట్టే లెక్క, అందునా కవిత్వం వంటి సాహిత్య తపస్సులో ఆమె సహకారం చాలా అవసరం. లేకుంటే రమణీ .. తెచ్చి యిచ్చే కప్పురవిడెం లేకున్నా కవిత్వానికి ప్రథమావసరమైన నిరుపహతి స్థలం కరువవుతుంది.

ఈ కవిగారు తన కావ్యాలలో గురుస్మరణతోపాటు భార్యను కూడ స్మరించి లోకానికి మరో ఆదర్శాన్ని చూపినాడు. ఈ దృష్టిలో కామాక్షి - అభిరామాచార్యుల వలె ఈ కవి దంపతులున్నారనుకుంటున్నాను.

చిన్నయబ్రహ్మంగారు భక్తశిఖామణి. భక్తకవులు తమ యిష్టదైవాలను నుతించటానికి శతకరచన చేపట్టటం పరిపాటి. కాని ఈయన ఆవిధంగా కాక చేయదలచిన నుతులను కావ్యములోని ఆయా పాత్రల నోటనే చేయించి వానికో సార్థకత కల్పించినాడు. వానిలో విశ్వదాభిరామంలో వేమన చేసిన శివస్తుతి. రామానందంలో కబీరు చేసిన గురుస్తుతి, అతడు [illegible] చేసిన భగవన్నుతి, మీరామనోహారంలో ఆమె చేసిన కృష్ణస్తుతి - కవిబ్రహ్మలో తిక్కన చేసిన భగవన్నుతి, నాదబ్రహ్మలో త్యాగయ్య చేసిన రామస్తుతి,

నాగార్జునునిలో హిరణ్యాచార్యుడు చేసిన దండపాణీశ్వరస్తుతి. చెప్పదగినది. ఇది గాక పిరికాళ్ళ నాయకులందరూ అవ సానంలో పరబ్రహ్మస్తుతి చేసినవారే. ఈ స్తుతులలో కవిగారి అద్వైత వ్యాపకత్వం ఉట్టి పడింది.

తన కావ్యాలలో ఈ కవిగారు అవకా శం కలిగినప్పుడల్లా పోతనగారివలె భగ వంతుని స్తుతించినా దానికంటె ఉత్తమ శీలానికే ఎక్కువ ప్రాముఖ్య మిచ్చి నాడు. అందుకే అభిరాముడు వేమనకు, వేమనలోకానికి, రామానందుడు కబీరుకు, కబీరులోకానికి, తులసీదాసు మీరాకు, మీరాబాయి రచనకి, త్రిపురారి గంగా తీరంలో సాధువులకు, తిక్కనగారు తన కుమారునికి, త్యాగయ్యగారు ప్రకాశ కర్ణాట సంగీతంలో పాడులాడిన శిష్యు లకు, సింహాద్రుడు నాగార్జునునికి, అతడు బ్రాహ్మణులకు చేసిన హితబో ధలు ఉదాహరణాలు.

ఈయన కావ్యాలలో కనిపించే మరో ముఖ్యలక్షణం నాయకమరణం. ప్రాచీన లాక్షణిక మతప్రకారము నాయకమరణం చెప్పరాదు. అందుచేత శ్రీరామ శ్రీకృ ష్ణుల జీవితాలలో ఎన్ని ఘట్టాలపై కావ్యాలు వచ్చినా వారి నిర్యాణా లపై అవిరాలేదు.

జాతస్య మరణం ధ్రువం. పుట్టిన ప్రాణికి గిట్టక తప్పదు. అయితే మాన వుడుగా జన్మించినందుకు అతడు కోరదగి నది సకల జంతు సామాన్యమైన మరణం కాదు, పరబ్రహ్మ సాయుజ్యం పొందటమే. అప్పుడే ఈ జన్మకు చరితార్థత. అందుకే కాశోలు వీరు తాము స్వీకరించిన పాత్రల పొందే స్థితిని కూడ కావ్యాంగంగా చేసి వర్ణించి అత్యంత రుచికరమైన తిరసంహా రాలు చేకూర్చినాడు. ఇట్టివి యింత వరకు కవులెవరూ చేయలేదు కాబట్టి ఇది చిన్నయ బ్రహ్మకవిగారి కొక్కరికే చెల్లింది.

చిన్నయ కవితా కళ

ఈ కవిగారు సంస్కృతాంధ్రాలలో చేయితిరిగి సంగీత సాహిత్య మర్మాలెరిగిన వాడు కవియైన వానికి ప్రతిభా వ్యుత్ప త్త్యభ్యాసాలు ముఖ్యం. మధురకవి, కవితా ధూరీణ, కవితా కళానిధి, కవితా వాచస్పతి, అనే బిరుదు లాయన ప్రతి భను అభినవ పోతన బిరుదు పాండి త్యాన్ని తెలిపితే బహుకావ్యరచన ఆయన నిరంతరాభ్యాసాన్ని సూచిస్తుంది. ఆధు నికులలో శ్రీ నాళం కృష్ణరావుగారు మధురకవి జాషువాగారు కవితా విశా రదులు. వానమామలైవారు అభినవపోతన బిరుదాంచితులు. కాని ఏకం విధ బిరుద భూషితులైన చిన్నయ బ్రహ్మకవిగారి రచనలో పై కవిపుంగవుల కవితాలక్ష ణాలన్నీ త్రివేణివలె అల్లుకొని ప్రవహిం నవి. అందుకే ఆయన కావ్యాలలో ఉదా హరణ లెన్నైనా చూపవచ్చు.

విశ్వనాథ మొదలుకొని నారాయణ రెడ్డిగారివరకు ఆంధ్రదేశంలోని ప్రముఖ కవి పండితులెందరో ఈయన కావ్యా లలో ఏదో ఒక దానికి పీఠిక వ్రాసినారు. ఇందరు కవులు పీఠికలు వ్రాసిన కవిగారు చేకూరినంతవరకు లేరు. అందుచేత ఇక ఈయన కావ్యకళను ఇంచుక పరిశీలించండి.

విశ్వనాథాభిరామం ఈయన కావ్యాలలో ఒకటి ఉత్తమ జాతిరత్నం. ఈ కావ్యం లో వేమనయోగి జీవితం చెప్పబడింది.

ఈ కవిగారు కావ్యాల కోసం గ్రహించినవన్నీ చారిత్రక పురుషుల వృత్తాంతాలు కాబట్టి ఈ కథలకు పురా ణాలలోని మాదిరి కల్పనలు వక్రోక్తులు కాలేదు. కవిగారే ఈ కావ్యాలలో పాత్రలై ప్రత్యక్షంగా కథ చెబుతూ పోతారు.

మరొకటి ప్రాధాన్యం కవిగారి కావ్యా లకు నాయకులు సరిపోయిన ప్రతి ష్ఠలే ఎన్నుకొనేవారు కాని కల్పిత లావిధంగా కాదు, తాము గ్రహించిన వారికి కర్ణంతులనుసంధానంగా ఆయా ప్రాస. ఇది ఆధునిక కావ్యాల ప్రత్యేకత.

ఈ కావ్యం కోడిమాతతో ప్రారంభ మవుతుంది. ఆంధ్రసాహిత్యములో, ఈ కోడిమాతలకు పెద్దచరిత్ర ఉంది. పెద్దన గారు దాన్ని త్రివర్గాలకు మూలంగా చెబితే పింగళి అతడు మొదలుకొని దాన్ని తురీయ పురుషార్థానికి ప్రతీక గా చేసి కావ్యార్థ సూచన గావించి నాడు. వేమనగారి లింగోద్భవ కాలంలో శైవక్యమందినాడు కాబట్టి ప్రస్తావనతో ప్రారంభమైన ఈ కథలో అద్వైతానికి పొందిక చాలా చక్కగా కుదిరింది.

ఈ కావ్యములో వేమనగారి జీవితము భోగముతో ప్రారంభమై యోగంతో ముగిసింది. దాని నడుమ కామాక్షి దేవి అభిరామాచార్యుల ఆదర్శ జీవితము ఒడిసి ప్రణయోపాసకుడైన వేమనను యోగో పాసకునిగా మలిచింది.

కవిగారు గ్రహించిన ఈ వేమన జీవి తానికి ప్రబలం చెప్పుకునే కథలు తప్ప చారిత్రకమైన ఆధారాలు స్వల్పం. అటువంటి ఈ కథను వీరు ప్రాచీన ప్రబంధాలవలె కాంచిత్యాన్ని మూసిపెట్టి కల్పన చేసి ఎంతో సహజసుందరంగా తీర్చినారు.

రెండవదైన రామానందంలో కబీరు వృత్తాంతం చెప్పబడినది. అది వేమన అనేకట్టుకథలపై ఆధారపడినది కాదు కానిసత్య కాలునివలె కబీరుగారి జన్మ సత్యం తెలియదు. దాన్ని చిన్నయ బ్రహ్మ గారు రామానందుడు దివ్యదృష్టితో ...

బ్రాహ్మణ వితంతు కుమారుడని తెలిసి కొన్నట్టు చెప్పినారు.

లోకంలో ఎక్కడ బ్రహ్మజ్ఞానం ప్రకాశించిందో అక్కడ బ్రాహ్మణత్వం ఉన్నట్టే లెక్క. దానికి పుట్టుకతోని నిమిత్తం లేదు. అందుకని మనమహర్షులే పొత్తులుంటాయి కాబట్టి కవిగారి ఊహకల్పన కావ్యానికెంతో నప్పింది.

ఈ కావ్యము సూర్యోదయముతో ప్రారంభమవుతుంది.

కబీరు తల్లిచే విడువబడి ఒక మ్లేచ్ఛ దంపతులచే పెంచబడి రామానందుని చే జ్ఞానోదయాన్ని పొంది మహనీయుడైనాడు. భారతీయులకు తమస్సును భంజించే సూర్యుడు జ్ఞానానికి ప్రతీక కాబట్టి పరమజ్ఞాన సంపన్నుడైన కబీరు జీవితము సూర్యోదయముతో ప్రారంభము కావటము సముచితమే.

మధ్యదేశములోని మహాపురుషుల జీవితాలలో సంగతా సంగత విషయాలెన్నో మౌఖిక ప్రచారములో ఉన్నవి కాబట్టి కబీరు జీవితము కూడ దానికి అతీతము కాదు. మహాకవుల వంటి వారి జీవితాలను కావ్యవస్తువుగా గ్రహించినప్పుడు వారి జీవితంలో తమకాలానికి తగిన లేదా తాము సమర్థించ గలిగిన ఘట్టాలనే ఎన్నుకోవటము పరిపాటి.

దీనిలోని ద్వితీయాశ్వాసములో కబీరు సాధుసంతర్పణ కొరకు భార్యను కోమటికి ముడుపు పెట్టిన కథ ఉంది. భగవద్రామానుజుల [illegible] కొంతవరకు ఈ కథ పోలి ఉంటుంది. ఒక జాతి సమాజములో అటువంటి ఆచారము ఉండేదుండు గాక. కాని యౌవనకులీనాతి సమాజానికి కావలసిన సందేశాన్నియ్య లేదు. అంతే ఈ కథల వెనుక ఆనాటి పరిస్థితుల మనకు మారిన పరిస్థితుల్లో పాతివ్రత్య ప్రభావము ఉంది కాబట్టి ఆ సృష్టిలో మాత్రము ఇవి స్వీకారయోగ్యా లవుతవి.

దీనిలో కవిగారు చెప్పిన ' ఈ కథ వెనుక కలిమిలో పతిమాట కాదురా దని పాతివ్రత్యం ఉంది. ఇట్టిదే తృతీయాశ్వాసములో మరొకటి. ఒకనాడు వీరి దాంపత్యాన్ని పరీక్షచేయటానికి ఒక నాడు కొందరు సన్యాసిబృందం వీరి ఇంటికి వస్తారు. అప్పు డతడు మగ్గం నేస్తూ వారు చూస్తుండగా ఒసే దీపం తీసుకురావే! అని భార్యను పిలుస్తాడు. ఆమె వెంటనే దాన్ని పట్టుకొని వచ్చి ప్రక్కన నిలుస్తుందిగాని పట్టపగలు దీప మెందుకని ఎదురుప్రశ్న వేయదు. ఆమె యొక్క ఈ పతి భక్తి చూసి వారు సిగ్గిలి పోతారు. ఈ నాడు ఇటువంటి ఇల్లాండ్రెవరు?

ఈ రెండు సంఘటనలు చాలు. ఆమె జీవితానికి మణిదీపికలు. ఆమె

"విరుగబూచిన తంగేడు
పలితేని_యమృత ఫలం బావి
కష్టసౌఖ్యములనొక్క తీరున సహింప
నొప్పిన భూరుహంబు _ అలితభాషిణి .."

ఈ కావ్యములోని తృతీయాశ్వాసములో 14 వ శతాబ్దినాటి సాంఘిక పరిస్థితి. సికిందర్ లో కబీరును దేశద్రోహ నేరముపై బంధించి అతని మహిమలు చూచి విడువటం చెప్పబడింది.

దీనిలో కబీరు పుత్రిక మాలిని బ్రాహ్మణునికి నీరు పోయడము ఒక కథా రత్నం. ఇదిగాక దీనిలో హేమకాంతుని వృత్తాంతము, దివాకీర్తి కథ మొదలైన ఉపకథ లింకా ఉన్నవి. దీనిలో ఒక్కొక్క కథ ఒక మణి పూస. ఆంధ్రసాహిత్యములో ఇది ఒక కథామాలాకావ్యము.

మూడవ కావ్యము త్రిశతిలో భర్తృహరి వృత్తాంతము చెప్పబడింది. చిన్నయ బ్రహ్మకవిగారి కావ్యాలలో ముందే ఉన్నది కావచ్చు.

భర్తృహరి నిర్వేదంపేర ఇంతవరకే ఒక కావ్యము ప్రసిద్ధంగా ఉంది. అదే కథ ఇందులో చెప్పబడింది.

ఈ కావ్యము ఉజ్జయినిలోని శరదుత్సవాలతో ప్రారంభమవుతుంది.

లోకానికి భర్తృహరి సన్యాసిగానే కాక సుభాషితకర్తగాకూడ పరిచితుడు. ఈ కవి స్వీకరించిన కథలలో భర్తృహరి, కవిబ్రహ్మ వీరిద్దరు కవులు కనుక కారణో పొసగలు అందుచేత ఈ రెండు కావ్యాలు శరదుత్సవాలతో ప్రారంభించి కవిగారు చక్కని కావ్యపరమార్థాన్ని ధ్వనింప చేసినాడు.

ఈ మన ఋతువర్ణనలు ప్రత్యేకంగా చెప్పదగినవి. తాను స్వీకరించిన కథానాయకుల జీవితాలకు వస్త్వైక్యం చేకూర్చి కావ్యత్వం కల్పించటానికి వీరు వానిని ఉపయోగించినారు. ఈ ఋతువర్ణనలన్ని సమగ్రంగా సంగ్రహించి ఒక చోట కూర్చితే ఇది ఒక మనోహరమైన ఋతుసంహారప్రబంధం కాగలదు.

నాలుగవదైన మీరా మనోహరంలో పరమభక్తురాలైన మీరాబాయి చరిత్ర చెప్పబడింది. మీరా గానసుధను హరించిన వాడు శ్రీకృష్ణుడు. కనుక కృష్ణభక్తి ప్రతిపాదకమైన ఈ కావ్యానికి మీరా మనోహరం అనే పేరు ఎంతైనా తగింది.

ఈమె రాజకుటుంబానికి చెందింది కాబట్టి కబీరుకంటె ఈమె వృత్తాంతం ఇంకా స్పష్టంగాను ఎక్కువగాను తెలుస్తుంది. అందుచేత దీనిలో ఊహాకల్పనకు స్థానం లేదు.

ఈ కావ్యం భారతభూమి అందాల రాజపుత్ర స్థానం రజపుత్రవీరుల శౌర్య పరాక్రమం వర్ణనలతో ప్రారంభమవుతుంది. దీనిలో

రక్తమున తానాలు తడిసెను తీర్థభూమి
వీరమాతలంగన్న పవిత్రభూమి.

సర్వకేంద్రంబు సౌఖ్య ప్రదంబు భరత
భూమిలో శైవసంద్యంబు పుణ్యభూమి
టపరాత్పరుండు కృపవహించి పలుమా
రవతరించి యద్భుతావహముగ
క్రీడసల్పుచుంట కీర్తింపనిదియెంత
గావనర్థలం బాపలు కదరమె?

ఈ పద్యాలు ఆయన దేశాభిమానానికి దర్పణాలు. ఈ కవి గారి పురవర్ణనలన్నీ దేశభక్తి పూరితాలు. విశ్వదాభిరామంలో గండపెడు - రామానందంలో కాశీ, తిరుపతిలో ఉజ్జయిని - మీరా మనోహంలో రాజపుత్రస్థానం - కవిబ్రహ్మలో నెల్లూరు నాగార్జుననిలో పెందోట పట్టణాలను వర్ణించిన తీరు చూస్తే ఈయన దేశాభిమానం ఎంత ప్రగాఢమయిందో తెలుస్తుంది. ఇవిగాక కబీరు, మీరా - త్యాగరాజు - తిక్కనగారలు చేసిన తీర్థ యాత్రలు కూడా ఈయన మాతృదేశ భక్తిని పట్టియిస్తవి. ఇతని కావ్యాలలో కాశీపట్టణం, గంగానది పలుసార్లు ప్రసక్తమయినవి. అవి ఒక్కొక్క తూరి ఒక తీరుగా దర్శింపబడినవి

మీరాబాయి రాజవంశంలో పుట్టిన వ్యక్తి ఆమె జీవితం పూలపాన్పుగాదు. శ్రీకృష్ణుని నమ్ముకొని మరదిగారితో ప్రహ్లాదుడు తండ్రితో పడినట్లు పలుబాధలు పడింది. చివరకామె గోదాదేవివలె శ్రీకృష్ణునిలో లీనమైపోయింది.

ఈ పెుత క్తరాలు కాబట్టి ఈ కావ్యంలో భక్తి దానికి అంగంగా కరుణరసం ముఖ్యంగా పోషింపబడినవి.

అయిదవదయిన కవిబ్రహ్మలో తిక్కనగారి జీవితం వర్ణింపబడింది. తిక్కనగారిపై రెండుమూడు కావ్యాలు వచ్చినవి. వానిలో ఎవరిపద్ధతి వారిది. తిక్కనగారు కవిబ్రహ్మ. కవిగారు చిన్నయ బ్రహ్మ. బ్రహ్మ శబ్దం యిరువురికి సమానమైనట్లే కవితా వ్యాపారంకూడ ఇద్దరికీ సమానమే కాబట్టి ఈ కావ్యంలో కవిగారి హృదయ స్పందన కూడ అంతర్లీనంగా ధ్వనిస్తుంది.

ఈ కావ్యం వసంతతిలకంతో ప్రారంభం కావడం కావ్య ప్రపంచానికి క్రొత్త.

దీనిలోని కథ మనుమసిద్ధి వరపాలునికి నిర్వచనోత్తరకృతి సమర్పణతో ప్రారంభమై క్రమంగా అడ్డతిక్కన యుద్ధం, వీరస్వర్గం, గణపతిదేవుని దర్శనం, మహాభారత రచనం అనే చారిత్రక విశేషాలతో నడిచింది. పినవయసు తిక్కన గారిగా గృహస్థజీవితం, మంత్రిత్వం, చరమదశ, హరిహరస్వామి వచ్చి కానికివ్వటం అనే విషయాలు కావ్యానికి చక్కని వస్త్వైక్యాన్ని కూర్చినవి.

ఆరవది నాదబ్రహ్మ. దీనిలో త్యాగరాజుగారి జీవితం వర్ణించబడింది. కవిబ్రహ్మాంశయేగాక నాదబ్రహ్మాంశకూడా ఈ కవిగారిలో కొంతవుంది. అందుచేతనే ఆయనగారికి కావ్యప్రేరణ కలిగింది అనుకోవలె.

త్యాగరాజుగారు చరిత్రకు స్పష్టంగా తెలిసిన పురుషుడు కనుక దీనిలో ఆయన జీవితం జననం మొదలుకొని పరబ్రహ్మ పదం చెందేవరకు సమగ్రంగా చెప్పబడింది.

దీనికి తొలిపలుకు వ్రాస్తూ శ్రీ 'బాలమురళీకృష్ణగారు' త్యాగరాజును భక్తుడు బీదవానిగా నిరూపించుటలోగల సంతోషము కన్న తోషకు తృప్తికలుగుటలు తోచుదుగాని అట్టివారి బదన పాపభూయిష్ఠము. శ్రీత్యాగరాజు బీదవాడుకాదు! అని ఒక అద్భుత విషయాన్ని చెప్పినారు. క్రీ. శ. 1964 లో అనుకుంటాను ఒంగోలులో పోతనగారి జయంతి సందర్భంలో శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు పోతనగారిని గురించి ఉపన్యసిస్తూ సరిగా ఇదే అభిప్రాయాన్ని ప్రకటించి ఈనాటి వారనుకొనినట్లు పోతన పేదవాడుగాదు అని అతడు తన తల్లిగారిని వర్ణించిన పద్యాలు చదివి నిరూపించినారు.

ఏడవది ఆచార్య నాగార్జునుడు. ఈ కావ్యం యొక్క పేరే దీనిలోని కథను తెలుపుతుంది కాబట్టి యిక వివరం అనవసరం.

ఆచార్య నాగార్జునుడు బుద్ధుని పిమ్మట కొడిగట్టి ఆరిపోతున్న బౌద్ధజ్యోతికి మాసిన తైలాన్ని గాక దీప్తిని ఇచ్చి దానిని సంపుష్టం చేసినవాడు. ఇతడు రసవాదవేత్త అని, సిద్ధుడని, వైద్యుడని అనేకమైన కథలున్నవి. భర్తృహరివలె ఇతని కాలంకూడ చరిత్రలో స్పష్టంగా లేదు. అంతేగాదు నాగార్జున నామధారులెందరో కూడ నిర్ణయంలేదు.

ఈ కావ్యం కాలగర్భంలో లీనమైన పెందోటపుర వర్ణనతో ప్రారంభమవుతుంది. ఒకప్పుడు విశ్వప్రఖ్యాతములై శ్రీమన్మహామేరుసమానులైన, సేవితకాకుమంత పెందోటపురవరాధీశ్వరులైన చతుర్వేద పారగులను, అని తమ శేఖా ముఖాలలో ప్రాసిద చేశారు.

నాగార్జున కెందరో నిర్ణయంలేకున్నా లోకంలో ఒక నాగార్జునాచార్యుడు మాత్రం పూర్వక్రమంలో విశ్వవిఖ్యాతుడని ఒప్పుకుంటుంది. ఆ విషయాన్ని ప్రతిపాదిస్తూ ఈ కావ్యాన్ని రచించినారు. దానికి తోడు దీనిలో అతడు చేసిన దేశాటనం, సింహళయాత్ర, యజ్ఞశ్రీ శాతకర్ణి మహారాజుగారితో కలవటం, శ్రీపర్వతంపై ఆశ్రమం విశ్వవిద్యాలయం నడపటం అనేక విషయాలన్ని గూర్చి గ్రంథస్థం జరిగింది.

నాగార్జునుడు అయిదు వందలయేండ్లు జీవించెనట. అపుడతనితో పాటు నిర్గుణ శ్రద్ధావంతుడు శాతకర్ణి కూడ చిరంజీవిగా రాజ్యమేలుచుండిన మహారాజు కుమారుడది ఎరిగి నాగార్జునుని మహాపరినిర్వాణ మందునట్లు కోరగా అతడెంత కాలం జీవించినా మరణం తప్పదని ఎరిగి ఒక తృణకాష్ఠంతో తనమస్తకము నుత్తరించుకోగా అది తెలిసి అక్కడమహారాజుగారు కూడ మరణించెనట. ఇదొక అద్భుత విషయం.

ప్రాచీనాంగా కావ్యాలలో నాయక మరణం చెప్పరు దాన్ని అలంకారశాస్త్రం అంగీకరించదు. అందుచేత శ్రీరామ శ్రీకృష్ణుల జీవితాలలో ఎన్ని ఘట్టాలపై కావ్యాలు వచ్చినా వారినిర్యాణంపై రాలేదు. శ్రీకృష్ణుని మరణం మాత్రం భాగవతంలో చెప్పబడింది. శ్రీరాముని నిర్యాణంపై ఒకే ఒక ఏకాశ్వాస ప్రబంధం వచ్చింది.

జంతుకోటిలోని కెల్ల మానవజన్మ శ్రేష్ఠం కాబట్టి ఆ దేహాన్ని పొందినజీవుడు సాధారణ జంతుమరణం పొందకూడదు. ముక్తి అతని ధ్యేయం కావలె అది అవినాశపదం కాబట్టి మరణ క్రిందికిరాదు. అందుకే కాబోలు శ్రీకవిగారు తన కావ్య నాయకుల జీవితాలను పరబ్రహ్మైక్య పర్యంతం తోరారా వర్ణించినాడు.

ఇవి వారు పొందిన ముక్తులను గమనిం చండి.

వేమనగారు దేశదుందుభులు మ్రోగుతూ ఉండగా ఒకనాటి లింగోద్భవ కాలంలో శివైక్యమందినాడు. సృష్టి తమస్సునుండి పుట్టి మళ్ళీ దానిలోనే లీనమౌతుంది. శివుంలో శివలింగం అనంతబ్రహ్మకు సంకేతంకనుక వేమన తాను ప్రవచించిన తత్త్వానికి లింగైక్యం పొందుటయే ఉచితం.

కబీరుదగ్గరకు మృత్యుదేవత మొదట భయంకర రూపంతో రాగా అతడామెను ఓసీ! పిశాచీ! నిన్ను నేనెరుగనను కున్నావా! అమృత స్వరూపిణివై రా! అని ఆదేశించి ఆమె ఆవిధంగా రాగా అందులో లీనమైనాడు. కబీరు మొదట అందరివలె సామాన్య మనుష్యుడే. రామానందుని బోధతో అతడు జ్ఞానియైనాడు. కాబట్టి ఇక్కడ మృత్యుదేవత అతనికి చూపిన విశ్వరూపం అమరానందుని జీవితానికి ఒక గంభీరమైన వ్యాఖ్యానం.

భర్తృహరిని ముక్తికాంత అతని ప్రియురాలి రూపంలో వచ్చి చేయెత్తి పిలువగా అతడామె ననుగమిస్తూ త్రివేణిలో లీనమైపోయినాడు. మీరాబాయి ఒక హరివాసరంనాడు గోదాదేవి శ్రీరంగనిలో లీనమైనట్లు ద్వారకలోని శ్రీకృష్ణునిలో ఐక్యమయింది. భర్తృహరి పురుషుడు కనుక అతనిని ముక్తికాంత నిజ కాంతరూపంలో వచ్చి పిలువగా స్త్రీయైన మీరాదేవి పరమపురుషుడైన శ్రీకృష్ణునిలో లీనంకావటం ఆ పాత్రల స్వభావానికి తగిన తీర్పు

తిక్కనగారికి హరిహరనాథుడు కనిపించి నీవు నాకు భేదమేమిటని పిలుచుకొని సన్నిహితంగా విమానంపైకొని వెళ్ళినాడు. హరిహరనాథరూపంలో ద్వైతాద్వైతాలు రెండూ మేళవించినవి కాబట్టి అతడువచ్చి పిలుచుకొనివెళ్ళిన ఈసన్నివేశంలో వేదంలోని 'ద్వాసుపర్ణా' మంత్రార్థం భాసిస్తుంది.

త్యాగయ్య పరాత్పరలగ్నచిత్తుడై కూర్చోగా అతనినుండి మధురనాదంతో కూడిన దివ్యతేజం ఒకటి వెడలి పరబ్రహ్మంలో లీనమయింది. ఇది అతడు పాలించిన నాదబ్రహ్మ ఉపాసనకు తగిన ఫలం

తిక్కన త్యాగయ్య బ్రహ్మపదవాచ్యులు కాబట్టి ఈకావ్యంలో వారుపొందిన పదం బ్రహ్మసాయుజ్యం. ఇతరులైన బౌద్ధులు హిందూ మతదేవతలను నమ్మరు కాబట్టి వారికి సాలోక్యాదిముక్తులు లేవు. ముక్తి అంటే వారిదృష్టిలో వెలుగుతున్న జ్యోతి ఆరిపోవటమే దానికి మహాపరి నిర్వాణ మని_నిర్వాణమని పేరు. అందుచేత ఆచార్య నాగార్జునుడు కంఠం ఉత్తరించుకొన్నప్పు డతనిలోని వెలుగు అక్కడే ఆరిపోయింది కాని అది దేహాన్ని విడిచి పైకెగయలేదు.

చిన్నయ బ్రహ్మగారు సార్థకనాముడు కాబట్టే కావ్యముఖంలో ఈ విధంగా ఆయా జీవులు పొందిన మోక్షస్థితిని దర్శించగలిగినాడు. అనిపిస్తుంది.

గ్రంథమాలలో వారెందరో తాము వెలువరించే పుస్తకాలను పుష్పాలుగా పేర్కొంటారుగాని వాటిని పుష్పాలనటం కుసుమహారగ్రంథమాల కృతులంత సార్థకమైనట్లు తక్కినవానికి కాలేదు. చిన్నయబ్రహ్మకవిగారి లేఖిని నుండి వెలువడిన కృతులు ఒక్కొక్కటి నిజంగా ఆంధ్రశారదకు అంకితమైన దేవతకు అమూల్యమైన ఆరాధనా పుష్పాలే అనక తప్పదు.

— —

జనమంచివారి ఉత్తర రామచరితము

—శ్రీ ఇవటూరి పేర్రాజు

(శ్రీకంఠ పదలాంఛన మహాకవియగు భవభూతి రచించిన ఉత్తరరామచరితము, సంస్కృత నాటకమునకిది ఆంధ్రీకరణము. ప్రసిద్ధకవి, కైలాసవాసి, జనమంచి వేంకటరామయ్య, దీనిని రచించెను. 168 పుటలు ఏడంకముల నాటకము. పబ్లిషర్స్. జనమంచి ప్రచురణలు, వీరభద్రపురము, రాజమండ్రి. మూల్యం రు 20)

కరుణరస ప్రధానమైన ఉత్తరరామచరితము విశిష్టమైన తీరులో మలచిన భవభూతి ప్రతిభ, యట్టి రసబంధురమైన గుణవిశిష్టమైన రచనలోని అనుభూతిని పొంది, అదే రసనిష్ఠతో, సంస్కృతాన్ని మరపించే సౌలభ్యంతో తెలుగులో రచించిన కొన్ని పద్యాలు ఉదాహరణంగా చూపి రచయితను శ్లాఘిస్తూ, శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి గారు వ్రాసిన "ముఖవచనము" చదివాక ఏమి వ్రాయుటకు అవకాశం కనిపించదు. ప్రతి అంకము లోను, శ్రీ వెంకట్రామయ్యగారు అనువదించిన పద్యాలను చక్కని వచనముతో, సమంజసమైన సంభాషణలతో ఒకమహాకావ్యముగా మార్చి, సమన్వయించి, పద్యాల అనువాదము పొంతము పరిశీలించి పరిష్కరించిన ప్రతిభ శ్రీ మల్లంపల్లి శరభేశ్వర శర్మగారిదైతే ఇక లోపాలెక్కడుంటాయి.

రామాయణేతిహాసమందు జానకి రావణుడిచే అపహరింపబడి, లంకలో రామునికై పరితపించి, తిరిగి ఉత్తరకాండలో దుర్జనుల అపవాదువలన పన్నెండేండ్లు రాముని నుండి వియోగము చెంది ఆమె పరిశుద్ధాత్మ యని నిరూపింపబడి నను బ్రదికియున్నంతకాలము అపవాదు తప్పదని, తల్లి వసుంధరలో ఐక్యమై పోయిన, అభిమానవతి, సీతాదేవి పరిదీన మూర్తి కనిపిస్తుంది. కాని భవభూతి విశిష్టకల్పనా సృష్టియైన ఉత్తరరామచరితలో, సీతారాముల పునస్సమాగమము జరిగి, తద్భిన్నమైన ప్రఫుల్లమైన సీతాదేవి రూపము కనిపించి మనలను ఆనందపరస్తుంది.

ఉత్తరరామచరిత నాటక ఇతివృత్తం క్లుప్తంగా నడుస్తుంది. శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవములకు వచ్చినవారంతా వెడలిపోయినారు. ఋష్యశృంగమహర్షి 12 సంll పాటు జరుగు యజ్ఞమొకటి తలపెట్టగా, రామచంద్రుని తల్లులు, నెలలు నిండినకోడలు సీతాదేవిని యింటిలో వదలి వెళ్ళెదరు. అంతఃపురంలో విశ్రాంతి తీసుకొనుచున్న సీతారాములు అర్జునుడనే చిత్రకారునిచే రచించబడ్డ 'రామచరిత' చిత్రపటములు పరిశీలిస్తూ తృప్తిచెందుతారు. వనకేళి అరణ్యవాసము, తపోవనములను గుర్తు చేసుకొని తిరిగి సందర్శించి 'సౌమ్య శిశిరావగాహా' యగు భాగీరథి యందు స్నానము చేయవలెనను కోరిక సీతాదేవికి కలుగుతుంది. ఆమె కోరికను తీర్చుటకై వాల్మీకి తపోవన ప్రాంతమునకు సీతాదేవిని తీసుకొనిపోవుటకు రథము సిద్ధముచేయవలసిందని రామచంద్రుడు లక్ష్మణునకు చెప్తాడు. తదుపరి సీతాదేవి రామచంద్రుని బాహువులను ఆధారముగా చేసుకొని విశ్రమించి, నిదురించుచుండగా, పురదుర్జనులు తిరిగి సీతాదేవిపై వేసిన పరగృహవాసినియై యుండెనను అపవాదు గురించి, ఒక వార్తాహరుడు రామచంద్రునితో చెప్తాడు. దుర్జనులు మాత్రమే పురజనులు కూడా, తాను సీతను 'పరిత్యజించుటయే వారి కోరిక' అనుకొని రఘుకులశ్యాముడు, రామచంద్రుడు, సీతను విడిచి పెట్టాలని నిర్ణయించుకుంటాడు. ఆ నిర్ణయము, సీతకు చెప్పి బాధపెట్టకూడదనుకుంటాడు నిండు గర్భిణియగు సీతనుండి వియోగమా అని దుఃఖిస్తాడు. తన బాహువులపై నిదురించుచున్న సీతను లేపడు. 'ఈ అభాగ్య కర్మచండాలుని విడిచి, వెళ్ళిపోవా, అంటూ మెల్లిగా సీత కరమును ప్రక్కకు సర్దుతాడు. సీతాదేవి పాదములు తన శిరస్సుపైనుంచుకొని 'ఇది నీ ఆఖరుస్పర్శ' అని ఏడుస్తాడు. ఇంతలో కార్యార్థియగు మహారాజు వెళ్ళడము ఈలోగా సీత మేల్కొనుట, రథము సిద్ధముచేసుకొని లక్ష్మణుడు రావడం జరుగుతుంది. మేల్కొన్న సీతాదేవి, రామచంద్రులు నాతో వస్తానన్నారే చెప్పకుండా వెళ్ళినారు. వారు తిరిగి కనిపించినప్పుడు, వారి పని చెప్తా ననుకుంటుంది. ప్రయాణమైన సీతాదేవిని లక్ష్మణుడు, వాల్మీకి ఆశ్రమము దగ్గర భాగీరథి వెంట దింపి వస్తాడు. సీతాదేవి పురిటినొప్పులెక్కువై నిలువలేక భాగీరథి కెరటాలలో పడుతుంది. భాగీరథి పృథ్విమీద ఒడిలో సీతాదేవి కవలపిల్లలను ప్రసవిస్తుంది. కాలాంతరమున పుత్రవాత్సల్యంతో వారిని వాల్మీకిమహర్షికి ఒప్పగిస్తారు. వాల్మీకి మహర్షి వారికి కుశలవులని నామకరణముచేసి సకల విద్యలు నేర్పుతారు. సీతాదేవి భాగీరథీ వసుంధరల పరిరక్షణలో పాతాళములో సురక్షితముగా ఉంటుంది. కుశలవులకు పన్నెండేండ్లు నిండుతాయి. పదిమంది ఈ నాటకములో భాగీరథి, తమసా, గోదావరి, మురళ సీతాదేవి ప్రియసఖి (వనదేవత) వసంత, వాల్మీకి, అరుంధతి,

[illegible] కనిపించి [illegible], ఒక ప్రజా[illegible] [illegible] మానుని ప్రతిపించుటకై, [illegible] తపస్సు చేయు శంబూకుడనే శూద్రుని వధిం [illegible] పంచవటీ ప్రదేశము, వారి [illegible], రామచంద్రుడు, దండకారణ్య ప్రాంతమందలి జనస్థాన తపో వనములు చూస్తాడు. శంబూకుని వధించి [illegible] సర్వతేజోమయ లోకములలో [illegible] నిర్వరుస్తాడు. సీతాదేవితో ఇది వరలో అరణ్యవాసము చేసిన ప్రాంతము [illegible] సంచరిస్తూ సీత విరహ మనుభవి [illegible] రామచంద్రుడికి, తాను కనిపించ [illegible] సీతాదేవి, రామచంద్రుని, తాకి, [illegible] ధర్మచారిణిగా, [illegible] మైన సీతాదేవి ప్రతికృతిని చేయించి, అశ్వమేధయాగము తలపెట్టినట్టు రామచంద్రుని మాట విని, 'తాను పరిత్యజించ [illegible] క్లేశము తొలగినట్లు' అని [illegible] సీతాదేవికి; ఋష్యశృంగ [illegible] తలపెట్టిన యాగము పరిసమాప్త [illegible] [illegible] ఉంటు అడుగు [illegible], రామునితల్లులు అంటారు. దుఃఖితురాలైన సీతగతి ఏమైనదో, [illegible], తల్లడిల్లుతుంటే 'అంతా [illegible] [illegible], వదండి వాల్మీకి ఆశ్రమము [illegible], అంటూ, వశిష్ఠులు, అరుంధతి వెంట [illegible] అందరు అక్కడికి చేరుతారు. [illegible] కారణంగా, రామచంద్రుడు [illegible] సీతాదేవిని విడిచిపెట్టుటా, [illegible] జనకునికి కొరకు వచ్చి [illegible] [illegible] [illegible] పెట్టుదురా'' [illegible].

రామచంద్రుడు అశ్వమేధయాగమును ప్రారంభిస్తాడు. యాగాశ్వము లక్ష్మణ కుమారుడు చంద్రకేతువు పరిరక్షణలో అశ్వరక్షకులతో, సేనలతో, [illegible] ప్రయాణిస్తూ వాల్మీకి ఆశ్రమ ప్రదేశమునకు చేరుసరికి అశ్వమిదిగో, జండాయిదిగో, తళతళంత రావణుని కలవు నిర్యాతించిన తనకన్న ఏకైక వీరుడు లేడన్నట్టు చాటింపు వినబడుతుంది. ఆచాటింపు లవకుమారుడు విని, పృథ్విలో క్షత్రియులే లేరా యని, విల్లు ఎక్కుపెట్టి ఎదుర్కొని, అశ్వరక్షకుల నోడించి సైన్యముతో యుద్ధము చేసి అశ్వమును పట్టుకుంటాడు. లవకుమారుని శౌర్యాన్ని, సౌజన్యము జూచి చంద్రకేతువునకు, అతనిపై 'సమరస భావం కలుగుతుంది' 'ప్రియవయస్యా' అని పిలిచి అశ్వమును విడువుము లేనిచో సైన్యముతో పోరాట మెందుకు? నాతో యుద్ధమునకు రమ్మని అంటాడు. చంద్రకేతు, లవకుమారులు, ఘోరాస్త్ర శస్త్రములతో పోరాడుతుండగా రామచంద్రుడు, సంభ్రమాశ్చర్యములతో వారిరువురిని చూచుచు చేరువ[illegible] వచ్చి, పుష్పక విమానములో వారిరువురి మధ్యదిగి, యుద్ధము నిషేధిస్తాడు. లవకుశులను జూచిన రామచంద్రునికి వీరు నా కుమారులేమోనను [illegible] కనిపిస్తుంది.

సమస్త దేవతలను, పురజనులను, ఆహ్వానించి అందరి ముందు తాను రచించిన రామాయణ కథను 12 ఏండ్లు నిండిన లవకుశులచే గానము చేయిస్తాడు వాల్మీకి మహర్షి. 'సీతాదేవి కనిపించదే! ఏమైనదో? పృథ్వీమాతలో [illegible] అని రామచంద్రుడు వాపోతూంటే, అపుడు భాగీరథీ పృథ్వీమతల్లులు సీతాదేవిని తీసుకొని వచ్చి రామచంద్రునికి ఒప్పగిస్తారు. భగవతి అరుంధతి, సమస్త ప్రజానీకానికి సీతాదేవి [illegible] అని [illegible] ఈవిధంగా నిరూపిస్తారు. ప్రజలు సీతాదేవికి ప్రణమిల్లి అంగీకరిస్తారు.

ఈవిధంగా సీతారాముల పునస్సమాగమము జరిపించి వారిని ఆశీర్వదించి, అశ్వమేధయాగము పూర్తి చేసి, చిరకాలము వర్ధిల్లుడని, వారికి వాల్మీకి మహర్షి వీడ్కోలిస్తాడు. ఈవిధంగా నాటకము రమణీయంగా నడుస్తుంది. ఆంధ్రీకరణ ఎంత సులభంగా నడిచిందో ఈ దిగువ కొన్ని ఉదాహరణలు మాత్రం చూపుదును.

ప్రథమాంకం

శ్లో. 38. అర్కం [illegible]

పద్యం 40. [illegible]...

శ్లో॥ 36. త్వయా [illegible] క్రయః .
త్వయా జగన్తి పుణ్యాని;
త్వయ్య [illegible] క్రయః ...

పద్యం 48. లోకములు [illegible]
[illegible]
[illegible]
లోకజనులు ..

శ్లో॥ 39. అపూర్వ కర్మ [illegible]
[illegible].

46 [illegible] అపూర్వ
కర్మ[illegible]
[illegible].

ద్వితీయాంకం

శ్లో॥ 2. [illegible]
[illegible].

11. [illegible]
[illegible].

శ్లో॥ 5 స్నిగ్ధ శ్యామాః క్వచి [illegible]
[illegible] భోగమా[illegible]!
[illegible]
[illegible]
ఏతే తీర్థాశ్రమ[illegible]
[illegible]
[illegible]
[illegible]

14. ఒకచోఁ గాఢాఖ్యాన్నమై శో
ణోపేట గత భయం బొప్పతిల్
చెన్ బంచాశ్వ
సకలాశల్ మాణిక్యమోదముం,
జలంబు, సుతరుఖురీ ఘాంక్ర
తుల్ కల్గి తీర్థ
ప్రకరంబుల్ పుణ్య మహా
శ్రమము లరయగిరుల్ వాహినుల్
కాన, గోనల్
సకలంబుంగూడ, జాడం
బుసుఁ సుపరిచితమౌ
దండకారణ్యభూముల్.

20. ఏతే తే జనహర్షు గద్గదనద
ద్గోదావరీ వారయః

30. గుహాలన్ నిండి శబ్దించుం
చుం దొలదన్
గోదావరీతోయముల్.

వ. స్తాంకం

శ్లో॥ 2 త్రాతుం లోకానివ పరిణతః
కాయవా నస్త్రవేదః
ఆవిర్భూయ స్థిత ఇవ
జగత్పుణ్య నిర్మాణరాశిః

9. ప్రోకంగ లోకములను,
మూర్తివహించిన యస్త్రవేదమో
కాక బ్రహ్మకోశమును,
కాయముగైకొను క్షాత్రధర్మమో
చేవతాలంబో మతిశ్రేష్ఠ
గుణంబుల చేవకంబో, యీ
పావనమూర్తి గైకొనెనో,
భవ్యజగత్ చిరపుణ్యరాశియో-

ఈవిధంగా సామ్యములు చూపించుతూంటే, వివరణాత్మకంగా రచన పెరుగుతుంది. కాబట్టి యింతమాత్రం రుచి చూపించాను. పద్యముల సొంపుతో, పాత్రల సౌకుమార్యంతో, తేటతెల్లమైన రచనతో మనకు ఉత్సుకత కలిగించి, నాటకము సాంతం చదివిస్తుంది.

ఎంతో శ్రద్ధతో, తంత్రిగారి రచన అను తెలుగువారి కందిస్తున్న శ్రీ జనమంచి శాకేశ్వరావు, వారి తమ్ముడు, చెల్లెలు ఎంతో అభినందనీయులు. సహృదయులకు ఆంధ్రీకృత ఉత్తరరామచరిత నాటకము ఆదరపాత్రము కాగలదని నా నమ్మకము.

=(o)=

కూచిమంచి తిమ్మకవి కావ్యము లందలి ధ్వనుల మార్పులు

—శ్రీమతి D. అన్నపూర్ణ

మార్పును కోరేది సాధనం భాష. ఇందు కలిగే మార్పులు ఒక క్రమ పరిణామానికి లోబడి యుంటేనేగా కన్పిస్తాయి. ఈ మార్పుల్ని రెండు రకాలుగా విభజించవచ్చును. అవి (i) శబ్దసంబంధమైనవి (Phonetic changes). (2) అర్థసంబంధమైనవి (Gemantic changes). ఇందు మొదటి దానిని 'ధ్వనిపరిణామ' మని, రెండవదానిని 'అర్థపరిణామ' మని అందురు.

భాషలలో ఆయా ధ్వనుల మార్పులను బట్టి వాటిని ఈ క్రిందివిధముగా వర్గీకరించవచ్చును అవి (1) వర్ణసమీకరణము (2) వర్ణవిభేదనము (3) అనునాసిక్యం (4) శ్వాసత్వ-నాదత్వ (5) లోపదీర్ఘత (6) స్వరభక్తి (7) ఆలాదిత్వము (8) వర్ణనాశము (9) అక్షరలోపము (10) వర్ణవ్యత్యయము (11) వర్ణాగమము (12) అనుచిత విభాగము (13) తాలవ్యీకరణము (14) సామ్యము (15) వ్యంజనాయామము (16) సంయుక్తాక్షరములోని కొన్ని వర్ణములు తొలగుట.

(1) వర్ణసమీకరణము. (Assimilation) అనగా రెండు భిన్నవర్ణముల యొక్క కూడిక ఏకవర్ణముగా మారుట.

భక్తి (పద్మ-తీర్థ శతకము-20) బత్తి (పద్మ. 9) పెం + మడి-పెమ్మడి (రాజశేఖర విలాసము 3-96).

1 నిండు + ఊర్పు = నిట్టూర్పు (సారంగధర చరిత్ర పుట 22. నిండు + వెర = నివ్వెర (సారంగధర పుట 1).

1. కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల డ ల కచ్చు పరంబగునపుడు ద్విరుక్త టకారంబగు. (బాల. సంధి 13)

(2) అనునాసిక్యము (Nasalization):- ఒక పదమునకల అనునాసికము పోవుటయూ, లేని అనునాసికము కలుగుటయూ అనునది కాలక్రమమున సంభవించును. దీనినే అనునాసిక్యమందురు.

ఆంధ్రభాష యందలి కొన్ని పదములందుగల వర్ణము లానునాసిక్యము నొందినవి

'అడంగ్వాదుల దాదుగకారంబు విభాష నగు' (బాల. ప్రకీర్ణ 13)

పూవుఁబోఁడి (రాజశేఖరవిలాసము 2-142) - పువ్వుబోణి (రాజ. వి. 2-37)

(3) శ్వాసత్వ-నాదత్వ (Unvoicing, Voicing) -- అనగా శ్వాసములు, నాదములు పరస్పరము మార్పు చెందుట.

కచటతప - శ్వాసములు
గజడదబ - నాదములు.
శ్వాసవర్ణములు నాదవర్ణములుగా మారుట.

'ప్రతిప్రత్యయికము మీది పరుషము లకు గసడదవలగు' (బాల.సంధి 10) అను సూత్రము శ్వాసములు నాదములుగా మారుట కుదాహరణముగ నున్నది.

సారంగధరుడును + పోలె = సారంగధరుడు వోలె. (సారంగధర చరిత్ర పు. 37). కలుగన్ + తొయ్యలి = కలుగం దొయ్యలి (రసికజనమనోభిరామం పే.5).

(4) లోపదీర్ఘత (Compensatory lengthening :- ఉచ్చారణమున నొక యక్షరము లోపించి, అట్లు లోపించుటవలన కలిగిన హ్రస్వత పోవునట్లుగా ప్రక్క యచ్చు దీర్ఘమగుచుండును. దీనినే లోపదీర్ఘత అందురు.

1. భాషాశాస్త్రవ్యాసములు డా. వి. చక్రధరరావుగారు. పుట 68.

కొంగము (రాజ 2.80) = కోగము (రాజ. 2.129).

నియమము (సారం. పుట 14) = నేమము (రాజ. 1.101)

(5) స్వరభక్తి - (Anaptyxis) సంయుక్తాక్షరము నడుమ నొక యచ్చు చేరి యుచ్చారణమును సులభపరచుటయే దీని లక్షణము. దీనికే విశ్లేషము, విప్రకర్ష అనియు వ్యవహరింతురు

చంద్రుడు (రాజ. 1.75)=చందురుడు (రాజ. 2.8).

కన్య (రుక్మి. 1.111) = కన్నియ (రాజ. 3.17).

నిద్ర=నిదుర (రుక్మి. 1.79).

పర్చి = పరిచి (రసిక. 1.61).

(6) i) వర్ణనాశము (Synecope) రెండు హల్లుల నడుమనున్న యచ్చు ఉచ్చారణ త్వరలో నశించి, యా రెండు హల్లులును కలసి కొంతకాలమునకు సమాకరణము నొందును. ఈ వర్ణనాశము స్వరభక్తికి విపరీతమయినది.

కలికి (రసిక. 2.76) = కల్కి (రసి. 2.76).

పలుమారు (రాజ. 3.168)=పల్మారు (రాజ. 1.32).

చిలుక (సారం. పు. 17) = చిల్క (సారం. పు. 23).

కనుక (సారం. పు 27) = కన్క (సారం. పు. 34).

పలుకు (సారం. పు. 25) = పల్కు (సారం. పు. 28)

ii) పదమధ్యాక్షరచ్యుతి (Loss of medial syllable) :-

పక్కెరము (రాజ. 2.182)=పక్కెము (రాజ. 2 80).

చెలిమికాడు (రసిక. 2.60) = చెలికాడు (రసి. 2.112).

(7) అక్షరలోపము (Haplology) :- ఒక మాటలోని చివరియక్షరము, రెండవ మాటకు మొదట సజాతీయాక్షరముగా నున్నయెడల నొకటి సాధారణముగా లోపించుచుండును.

ఇంత + దాక = ఇంతాక (శశి.2.128)
పెద్ద+చెలులు=పెచ్చెలులు (సర్ప. 2.9)

8) వర్ణవ్యత్యయము (Metathesis) ఉచ్చారణమునందలి తడబాటు వలన ముందర యక్షరము వెనుకకు, వెనుకటి అక్షరము ముందుకును వచ్చును.

అనవుడు (రాజ. 1.85) = నావుడు (రాజ. 3.187)
(అనవిని) (సారం. పు.26)=నావిని

9) వ్యంజనాయామము (Doubling):- హల్లులు ద్విత్వము నొందుట. అచ్చు లెట్లు హ్రస్వదీర్ఘములుగా మారుచుండునో యట్లే యుచ్చారణమున హల్లులను ద్విత్వమును పొందుచు, పోలించుచుండును.

అ+ తెరగు=అత్తెరగు (సింహా.1 82)
అ+కామరుడు=అక్కామరుడు (సారంగ. పు. 28
ఈ+చెరువు=ఇచ్చెరువు (సర్ప.3-48)

ద్విత్వముగానున్న హల్లు ఊనిక లేక ఉచ్చరింపబడినచో ఆ జడ్డకు (ద్విత్వము) లోపము కలుగును అనగా.

1. అక్కటాంగుల జడ్డక లోపంబు విభాష నగు. (బాల. సమాస. 8)

బొమ్మ (సారం. 3.1) = బొమ (సర్ప. 3.168)
గయ్యాళి (కుక్కు. 39)=గయాళి (కుక్కు. 20)
పువ్వుఁబోటి (రసిక. 2.71)
పువుఁబోటి (రసిక. 2.68)

10 సంయుక్తాక్షరములలోని కొన్ని వర్ణములు తొలగుట - ఒక పదము యొక్క ఆదినిగాని, మధ్యమునగాని, అంతమునగాని, సంయుక్తాక్షరములున్నచో అందు కొన్ని వర్ణము లుచ్చారణ సౌలభ్యము కొరకు లోపించును.

క్రోఁతి (కుక్కు. 20)-కోఁతి (కుక్కు. 33)
స్వామి (సర్ప 3.29)=సామి (సారం. పు. 12)

ఆధార గ్రంథములు

ఆంధ్రభాషావికాసము— శ్రీ గంటి జోగి సోమయాజిగారు.

భాషాశాస్త్రవ్యాసములు శ్రీ వి. చక్రధరరావుగారు.

శ్రీ కూచిమంచి తిమ్మకవి గ్రంథములు:
1) రాజశేఖర విలాసము 2) సారంగధర చరిత్ర 3) కుక్కుటేశ్వర శతకము 4) రసికజన మనోభిరామము 5) రుక్మిణీ పరిణయము 6) సర్పపుర మాహాత్మ్యము 7) సింహాచల మాహాత్మ్యము.

=॥=

మనము - మన సంస్కృతి - మన జాతి

—డా॥ అయ్యగారి వరసింహమూర్తి

అచ్చపు చీకటింట్ల పార
  లాడుచునుండ ప్రపంచమెల్ల నీ
పచ్చని తల్లి గుమ్మముల
  పై వెలిగెన్ మణిదీపికల్ !!! కవుల్
వచ్చిన ఖండ ఖండముల
  వారికి కోరిక తీరునట్లుగా—
బిచ్చము పెట్టె భారత స
  వి్త్రి ప్రియంబున రెండు చేతులన్.

ఏ ధాత్రి యందలి సకల సంపదలను గాంచి యన్యదేశీయులు హస్తములు చాచిరో, యన్యమతస్థులే దేశము నందలి వేదములను గాంచి విస్మయము చెందిరో, రొయ్యాది, గార్గి, మైత్రేయ్యాదిలలామలకు పుట్టినిల్లయినదో, యే దేశము భరతాది సత్ప్రభువులచే పాలింపబడి భరత వర్ష మని వాసిగాంచినదో యట్టిదేశము మన దేశము. అది భారత దేశము. అందు నివసించుమనము భారతీయులము. ఈ భారత దేశ మనేక జాతుల కాలవాలము. అందు ఆంధ్రజాతియొకటి ఆంధ్రులమైన మనము మన ప్రాచీన సంస్కృతిని గురించి.

'నాగార్జునాద్రి మన్నని పాలరాలపై
  శ్రీలందించెను మాశిల్పకాల
విద్యానగర మంజులో ద్యాన వీథుల
  నవ్యతల్ నెంచె మాకావ్యకన్య,
త్యాగరాయల ప్రేమరాగ డోలికలలో
  కమ్మగా నూగె మాగానలక్ష్మి,
ఏకశిలాపురీ ప్రాకార శిఖరాల
  విహరించె మావీర విజయరాజ
దిక్కు దిక్కుల కీర్తి చంద్రికలు నింపి
వెలుగులు వెలార్చ్కొనియె మా
  తెలుగుతల్లి!'

అని గొంతెత్తి పాడుచున్నాము

సంస్కృతి చరిత్రకు బీజము. ఈ సంస్కృతి చరిత్ర ప్రజానాయకము. అనగా నిందు ప్రజలే నాయకులు. ఇందు ప్రజల సుఖదుఃఖములు, కష్టనిష్ఠురములు, వారికైనందిన జీవన విధానము, ఐకమత్యము, అంతస్స్వైరము, ప్రగతి, పురోగమనము - ఈ మొదలైన పెక్కు విషయములు సంస్కృతిలో కనబడును.

జాతి యన నొకే యొక సంస్కృతి, యొకే యొక మతము, కలిగిన కొంతమంది వ్యక్తుల సమష్టి వ్యవస్థ. ఒకజాతి యభివృద్ధి మార్గమున నడచినరీతి సంస్కృతి యని, ఒక వ్యక్తి చేయు నభివృద్ధి యత్నము, సంస్కార మని లోకసామాన్య వ్యవహారము. శబ్దములు కాలగతిలో అర్థపరిణామము నందుట సహజము గనుక 'సంస్కారి' యను శబ్దమును నిట్టి పరిణామమునకు లోనైనది. మొదట నీశబ్దము ద్విజాతులకు చెప్పబడిన అహితాగ్ని కర్మలను యథావిధిగ నిర్వహించు 'దీక్షాపరు'డను అర్థములో వాడబడినది. ఒక వ్యక్తి 'సంస్కారి' యను చెప్పినపుడు ఆ వ్యక్తి '-క్కని మనోవికాసము గలవా'డను అర్థమున వ్యవహృత మగుచున్నది. నేడు సంఘమునందు కనబడు సంఘాభివృద్ధికి విరోధకములైన దురాచారాది విషయములను సవరించుటకో, నిర్మూలించుటకో కృషిచేయువా డను అర్థములో నీశబ్దము వాడబడుచున్నది.

నాగరకతకు నామాంతరమే సంస్కృతి యని కొంద రందురు. ధనముకలిగి నగర జీవనము చానికలవ నాగరకతా సంస్కృతులు కలుగునని కొందరి భావన. సంస్కృతి నాగరకతలకు మధ్య భేదమేర్పడ మున్న ని కొందరి భావన. కట్టుబొట్లు మొదలగు వానులకు బాహ్యవిషయముల ఒకటి భేదమున్నను అంతరవిషయముల మానవ ప్రకృతి ఒకేవిధముగ నుండును. సహ స్థితి కోమలత్వ మను బురఖా తొలగి టయే నాగరకత యనిపించును.

మానవుని బాహ్యజీవితము నాగరకత యనియు, అంతరజీవితము సంస్కృతి యనియు చెప్పవచ్చును. సంస్కృతి మానవుని ఆత్మధర్మము, నాగరకత మాన వుని దేహధర్మము. మొదటిది వేష భాష లందును, ఆచార వ్యవహారములందును భౌతిక జీవితమునందును చూపట్టగలదు. రెండవది మనోవికాసమునందును హృదయ వ్యాపారమునందును, ఆధ్యా త్మిక జీవితమునందును చూడదగినది.

ప్రాక్ ప్రతీచిదేశస్థుల సంస్కృతుల లోని వ్యత్యయము కొట్టవచ్చినట్లు కనబడును. భారతీయులు హృదయవాదులు. గత దైవబలములపై విశేషమైన విశ్వాసముగ కర్మబద్ధులు. వారు పునర్జన్మను నీరంగీకరి తురు. వీరి కలుగూడ సంపూర్ణ మానవ వికాసముపై ఆధారపడి వృద్ధి నందినది.

ఇక పాశ్చాత్యులు బుద్ధిపరులు ప్ర పంచాగమున కిచ్చిన ప్రాధాన్య మిత్తుర పునర్జన్మ నంగీకరింపరు. వీరి సంస్కృ ప్రాగ్యాముల ధర్మమునకంటె కదంబిక మైనది.

జాతి ఔన్నత్య కము పరిణామస్వరూపమే సంస్కృతి. సంస్కృతికి ఉపాధులు వీ కళ, సారస్వతము, తత్త్వము. ఏ దే కళాసంపద, సారస్వత సౌభాగ్యములు అన్యదేశీయులకు నైతము నోరూరునట్లు చేసి గుణపాఠములను నేర్పగల్గినో య జాతి మహాజాతి యనదగును. ఇ ట్యాగుణ సంపన్నమైన దేశము భార దేశము. ప్రపంచమున దనేక జాతుల గలవు అందు భారతజాతి యొక్కటి దని

“ఉదయించిన తొలి భారతమాత
భారతి రత్నగర్భ యైన శ
స్యచ్ఛాయల భాసిల్లు తల
పెత్తు నిరోధపుటెల్ల వాకిట
ప్రసవించిన జాతి కోయిది యు
త్తరపు శాఖలతోడ పాయగా
అచ్చట గాయల తొలి
కా ముత్తెపు జాతులెల్లెడల’

“ ఈ జాతి చాల పురాతనమైనదని, ఇక్కడ జాతులన్నిటికిని ఇది జన్మభూమి యని సగర్వముగా చెప్పవచ్చును.

ప్రాచీనకాలమున నొక్కొక జాతి యుండెడి దనియు పశ్చాది కాలపు కాలములో వచ్చిన మార్పులవలన తెగలు తెగలుగా విడిపోయి దూరప్రాంతములకు పోవుచుండి వచ్చినవనియు, సంబంధ బాంధవ్యములు కూడ కలుగక పోవుటచే వారి వారి సంస్కృతి, నాగరకతలలో గొప్ప వ్యత్యాసమైన మార్పులు వచ్చిన వనియు, చరిత్రవలన తెలియుచున్నది.

ఒక ప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు పోయినప్పుడు ప్రాంతమునందలి జనుల సహవాసము వలన వారి వారి సంస్కృతి, నాగరకతలలో మార్పులు వచ్చును ఇట్టి మార్పులావశ్యకములు కూడ ఎందులకనిన-

ఒక వనమునకు చెరుగు వృక్షములు, వానిని పెనగి పెరుగు లతలు, అతల నలంకరించు విరులు. విరులయందలి మకరందాస్వాదనమునకై ఏతెంచు మధుప్రవతములు మధుపానోన్మత్తతచే నవి చేయు ఝంకారములు. ఆ ఝంకారము వలన గానముగా కూజితములు, ఆ కూజితముల వల్లనొందు నాయికా నాయకులు, వాని కనుగుణముగా వీచు మలయమారుతములు, ఏవిధి సహకారములగా చంద్రికలు చంద్రికలందు ధవళ ధవళ లాడెడు కొలనులు ఏ విధమో రమణీయములైనను, ఉన్నత పర్వతశ్రేణులవలన మరింత శోభించుచు ఆర్యజాతికి నాకరమైన పవిత్ర ప్రశస్తం బడసిన రాజ్యము, వారి నాశ్రయించి మహాకార్యములు చేయించిన మహావీరులు, వారి ధైర్య ఔదార్యాదికములను వర్ణించిన మహాకవులు వారి కవితానైపుణ్యమును చాటించెడి మహాకావ్యములు, ఏ కవియో రచనచేయనవులైనను, పరస్పర సంబంధము వలన నాయా కాలములందు వచ్చెడి వచ్చును అట్టి యనేక నాగరకతలు, సంస్కృతులు గలిగిన ప్రజ లెందరో దేశమున నివసించుచున్నచో దేశము శోభాయమానమై వెలుగుటకు కన్నులపండువుగ నుండును. ఇట్టి నయనాభిరామమైన దేశము భారత దేశము.

మొహెంజొదారో, హరప్పా, అజంతా, ఎల్లోరా మొదలగు ప్రాంతములందు లభించు వఖండశిల్పములు, వ్యాస వాల్మీకి కాళిదాసాదుల మహాకావ్యములు. శంకరాది మహామేధావుల తత్త్వపరిశోధనలు, భారతదేశ సంస్కృతిని చెప్పక చాటుచున్నది ఈ సంస్కృతి పాశ్చాత్య దేశములకు ప్రాకి వారి ప్రశంసలకు పాత్రమైనది.

పుట్టి పెరిగిన వ్యక్తి వైశిష్ట్యమునందేమి, సంస్కృతియందేమి ఉండవలసిన యత్యున్నత ప్రస్థానమును ప్రాప్తింపజేసిన దేశములు మూడే మూడు. అవి గ్రీసు, రోము, ఇండియా

“After all no good thing continues forever, it degenera.eo. and the cycle begins again”- భారతదేశము నాడును, ఈనాడును తన ప్రత్యేకతను నిలుపుకొనుచునే యున్నది. పై దేశము లిప్పుడు శిథిలావస్థలందు వ్యాపించి ఉండవు. కావుననే ‘మైజను’ అంటిరు Nawa. like individuals live or die but civilization cannot perish’ అనినాడు.

భౌతిక సంఘర్షణలో కీర్తియే సంస్కృతి యని తలచి మారిపోవు పాశ్చాత్యులవలె కాక వారి దేశములలో నశించి బయలుదేరినప్పుడు భారతజాతి తన ఆధ్యాత్మిక జ్యోతిచే చక్కని పథమును కన్పింపజేసి సక్రమ మార్గములోనికి నడిపించుచున్నది. భారతజాతి సంస్కృతి యనిన నిదియే

అయినను పాశ్చాత్యులు పట్టిందే బంగారు కాని, భారతదేశమే సర్వమానవ శరణ్యమని కాని యభిప్రాయపడరాదు. ఎంత గొప్ప దేశమునకును దోసములుండక పోవు. ఒకానొకనాడు సర్వహారిణ్యంబు దివర రించిననాడు నేడు అబద్ధముగా కాలవాలమైనది. అందువలన గతకాలపు చరిత్రను, ప్రాచీన సాహిత్యసంస్కృతులను ప్రత్యక్షముగా చూసిన మన సనాతన సంస్కృతి చాల ఘనమైనదని ప్రాచీనులు గొప్పవారని చెప్పుకొనుచు ‘మా తాతలనాడు నేతులు త్రాగే మా మూతులు వాసన చూడుడ’నిన నిరుమంతయు ప్రయోజనముండదు. సర్వమానవధర్మములను నాగరకతా సంస్కృతులను సమ్యగ్దృష్టితో పరిశీలించి యథాగాహన చేసికొని యీనాటి పరిస్థితుల కనుగుణముగా సమన్వయపరచుకొని భావి జీవము పోయుటయే ప్రతి భారతీయుని విధ్యుక్త ధర్మము

‘మన జాతి యత మంటగల్పుకొని ని
ర్మర్యాద నీచ ప్రవ
ర్తనలన్ కాల్పడి భారతంపు ర్యమునకున్
దాకు డక్కై నీ పురా
తన విజ్ఞానికిపు వేముపు అన
క్కంఠించు కంకింపగా
జనుచో? ఓ ప్రియభారతావని ప్రపం
చ ఖ్యాతి నార్జింపవే !’’

—0—

వర్షా పరిధాగమార్తి

—డా॥ రామదుగు వెంకటేశ్వరశర్మ

సృష్టిలో ప్రకృతికి మించిన రసవత్కృతి మరొకటి లేదనుకుంటా. ఈ నవ ప్రకృతిలోని చెట్లూ-చేమలూ, ఆకులూ-అలములూ, పూలూ కాయలూ, గుట్టలూ-మిట్టలూ, నదులూ-నదాలూ, గగనమూ-మేఘాలూ, హరివిల్లులూ-మెరుపు తీగలూ అన్నీ వింతవింత కదలికలతో మనల్ని పలకరిస్తూ మనుష్య జీవితరహస్యాల్ని విప్పి చెబుతూ, మానవ ప్రకృతికి ప్రతికృతిగా నిలుస్తాయి. మనోజ్ఞంగా సామాన్య మానవుడికే ఇటువంటి అనుభూతి ఏర్పడుతుంటే, మధుర ప్రకృతి గలిగిన కవికి, ప్రకృతిలోని తియ్యని ప్రతి గానలేశానికీ, చక్కని ప్రతి చిత్రరేఖకూ, కమ్మని ప్రతి కావ్యాంశానికీ పరవశంగా చలించే హృదయం గలిగిన కవికి, వర్ణ్య వస్తువు అంతర్యాన్ని తెరిచి చూపే స్వభావం ఉన్న కవికి ప్రకృతిని, అందునా సార్వోత్కర్షాన్ని సమకూర్చే సస్యశ్యామల భరితమైన వర్షాప్రకృతిని, అందునా శ్రావణవర్షా సుందరిని, ఆ శ్రావణవర్షా ప్రకృతిలోని నదీసుందరిని సందర్శించే టప్పుడు కలం మేల్కొలుపకుండా ఉంటుందా? ఉండదు. రసభావ చమత్కార భాసురమైన సురగంగాతరంగాలు పరుగులిడతాయి ఆ కలంలోనుంచి :-

"నీల హరివిల్లు రంగుల పూలజడలు, చిలుక రెక్క మెరుంగు దుప్పటులు దాల్చి, మంగళపుష్పాల మెరుగుబాగల"తో ఆ వర్షాసుందరి సందర్శన మిస్తుంది కవికి, అంటారు. "రమ్య నీరద నీలాంబరమ్ము దాల్చి, కడిమి మాలతి మొగలి పూజడ ముడిచి, మించు కాంచన కాంచి ధరించి" ఆకాశానికి ఆకలి గావున. ఉదయాన్నో భావసుందరిలా కవికి కనిపిస్తుంది ఆ శ్రావణమాసం. తరు సౌందర్యాలోకనము చరణాలంకృత లాక్షాంకిత మువర్ణ్యాని కావ్యలక్ష్మిని సూచిస్తుంది ఆ శ్రావణలక్ష్మి. అలా కనిపిస్తున్న వర్షాలక్ష్మికి స్వాగతం ఇవ్వకుండా ఉండగలదా కవి హృదయం? ఉండలేదు. స్వాగతమిస్తుంది ఇలా :-

"తనరు నీలగిరుల నమస్సాంద్రములందు
మింట మెరుపు మబ్బు మెరయునందు
మొలరు గ్రాక్తచేల మరకతచ్ఛవినందు
ఎగసి వార్షలక్ష్మి! రమ్ము దయ్య"

ఆ వర్షారాత్రిలో కంటున్న ఆడపిల్లలా ప్రతి కొమ్మా ప్రతి తీగా, స్వచ్ఛంగా మెరుస్తుంది కవి కళ్ళకు. మరోసారి వర్షాసమయంలో చెట్లు చెదరిన భాగ్యవంతుల్లా కొగిళ్ళలో ఒదుగుతున్నాయి. (ఆకలి మంటలు-కథానిక) ఏడుస్తోంది. ఊరుకోమని గాఢంగా రప్పు కారడాన్నో ఎవరో కాచుకున్నారు! కొట్టినకొద్దీ ఏడుపు ఎక్కువవుతోంది" (ఆకలి మంటలు-కథానిక) వర్షాప్రకృతిలో కవి గమనించిన సంఘటనలో మైన ఆకలి మంటల సంఘటన మది!

తరలక్ష్మిలా తెలుగువారి వాకిట వర్షా ప్రకృతి నిలిస్తే ఆ ప్రకృతిలోని నదీలక్ష్మిని చూసి కవి ఆశ్చర్యచకితుడై ఉత్ప్రేక్షామయమైన అనుభవాన్ని ప్రసరింపజేస్తాడిలా -

"ఇవిరేమి గ్రీష్మాగ్ని ఎగయు మంటల త్రాగి
గగనమ్ము కరగి ధారయగు నేమో?
తరణిభవ ఉదయ ముఖ ప్రకాశము గాంచి
గిరిరాజు ఎదకరగి పారెనేమో?
ప్రాకృత్యమున ఉండు వారిద మధుగోల
మెరుపులు విడిన తేనెయదున్నదేమో?"

వర్షాకాలమే ఒక కోయిలాదమ్మలన్నీ తే నెపట్టులు. వర్షాలుగా కురిసిన జల్లులే పిండిన తేనెబిందువులు. ఇది ఒక అపూర్వమైన ఊహ.

వస్తున్నటువంటి వర్షానిద్రాగమార్తిలో కవి లోకంపోకడలు ఎన్ని చిన్నెలు చిత్రించి మనచే సందర్శింపజేస్తున్నా డిలా :-

"...ఉరిమింది ఉరిమింది నీరదమిచ్చిన
తల్లి చెలమ లోభిన్య
తొంగి చెట్టె... ఏ మహాభయ కర్దాంత
సీమ వెదళి దేవిలో' వచ్చిందట
ఆ నదీమతల్లి!

వర్షెచెలమ కవిదృష్టిలో లోభిలా కనిపించింది. నీటిని ప్రజకు అందించే విషయంలో ఆ లోభిత్వాన్ని కృతీకరించే మహాదాతలా కనిపించింది ఆ నదీమతల్లి కవికి. ఆ స్రవంతి రాకకోసం కర్షకులెంత ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారో గమనించాడు కవి. ఆ కర్షకుల ఎంతటి హార్షోత్కర్షాన్ని నది కలిగించిందో గమనించాడు కవి. వెంటనే ఇలా అక్షరరూపాన్నిచ్చాడు ఆ భావాలకి.

'మొగ మంత ఒక్క చూపుగ తొంగి చూచుంచు పేదకర్షకుని ఎద్దింది విందు' మొగమంత ఒక్క చూపు చేసిందన్నది తెలుగువాడి గమనించగలడు.

మరోసారి మహారాణిలా దిగివచ్చింది కవి దృష్టిలో వర్ష సంధ్యారాగిణి. అది సాయంసంధ్యాసమయం! విచిత్రించి కాటుక సాయంసంధ్యా సమయం! శ్రావణమంగళవారంలో తెలుగుపడచులు చేసే మంగళగౌరీవ్రతాల పేరంటాలు గుర్తుకు వచ్చాయి కవికి. వెంటనే ఆ సంప్రదాయ సంస్కారభరిత ప్రకృతిని కావ్యప్రకృతిలో సందర్శించాడిలా -

పదకుండకుంభ ప్రారంభికిడి
  కాపడ దాల్చి దిశా కంకణం
డి సదుటక్షే కపోలముల
  నించుక పుల్పొడు లద్దితిప్పి, కి
న్నెర సుమకల్లలం దురిమి
  శ్రావణసంధ్యకు పేరటమ్మకై
నది నడతెంచె నొక్కి కర
  కాన్సుక జాహ్నవి మోహనాకృతిన్" ॥

నదిరమే తెలుగు పేరంటాలుగా అలంకరించుకొన్న రూపకం కవి భావనలో అందంగా తెమలుకదనం ఉట్టిపడే రసజ్ఞ మనోజ్ఞ రూపమే! సర్వవస్తువులలోని అంతస్సౌందర్యాన్ని తెమల్చిచూపడం జరిగింది ఈ వర్ణనలో. తెలుగు పేరంటాండ్ర సౌభాగ్యాన్ని ప్రకృతిలో చూపి ఈ ఆచార వ్యవహారాలను, ఈ సంస్కృతి సంప్రదాయాలను సంరక్షించుకోవలసిన ఆవశ్యకత తెలుగుజాతియందు ఉన్నదన్న సత్యాన్ని పాఠకులకు వ్యంగ్యంగా కవి గుర్తుచేశాడనుకోవచ్చు.

మళ్ళీ కవి నదిని చూశాడు. ఈసారి సుందరామక మనోజ్ఞ కావ్యంలాగే కనిపించింది ఇలా :-

"పొంగిపొరలుండెలో అమృత
  మాధుర్య నిష్యందం రసాకృతిన్
పొంగుచు వాలుగా మృదుల కళ్యాణ
  శ్రావ్యంబు, వక్రయాన లీ
లాగతి ఫేనపుష్పసుమ
  అంకృతి శ్రీంద్రగతి ధ్వనింప న
వరాగత సుందరామక మనోజ్ఞ
  కావ్యమా యొకే శోభిలున్" ॥

గోదావరి నదులను ఎంతోమంది చూస్తుంటారు. ఎంతరో కవులు నదులను వర్ణించియున్నారు. కాని, ప్రవహించే నదిని అందమైన కావ్యంగా రూపకల్పించినవారు కవిసమ్రాట్లతో 'నవవిద్యుతి' అనుకుంటాను. ఆ కావ్యంకూడ మామూలుకృతి కాదు. రసకయ్యాలంకార ధ్వన్యాకృతి.' ఇట్టి కల్పనాప్రకృతిని, నదీలక్ష్మిని ఇన్ని రకాలుగా భావన చేసినవారు ఎవరో కాదు. ఆయన శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారు! వారి కృతులన్నీ రసాకృతులు! వక్రయాన లీలాధ్వని సులలితకృతులు! అధునాతనాంధ్రసాహిత్యలోకంలో ఆయన నిజంగా కల్పనాసామ్రాట్ మూర్తి!

—•••—

విజయనగరం జిల్లా గ్రామ నామాలు – 'వలస'

—డా॥ లక్కంశెట్టి కోటమల్లేశ్వరరావు. ఎం.ఎ., పిహెచ్.డి.

విశాఖపట్నం జిల్లాలో కొంత భాగమూ, శ్రీకాకుళం జిల్లాలో కొంత భాగమూ కలిసి, విజయనగరం జిల్లా 1698వ సంవత్సరంలో ఏర్పడింది. ఈ జిల్లాలో 34 మండలాలు ఉన్నాయి. అతి ప్రాచీన కాలంలోనూ, అత్యాధునిక కాలంలోనూ తప్ప ఈ ప్రాంతానికి మధ్యకాలంలో చరిత్ర ప్రసిద్ధి లేదు. మధ్యకాలంలో ఈ ప్రాంతం రాజకీయ సుస్థిరత్వంలో ఏదో ఒక ఏలుబడిలో ఎక్కువ కాలం నిలవలేదు. అందువల్ల ఈ ప్రాంతం సాధారణంగా రాజకీయోపద్రవాలకు లోనవుతూ వచ్చింది. కాగా 'వలస' అన్న పదానికి రాజకీయోపద్రవాలవల్ల పరదేశంలో నివసించటం అని అర్థం. ఈ కళింగాంధ్ర దేశంలోని ఊళ్ళ పేర్లలో వలసలు ఎక్కువ. ఇవి పరదేశోపద్రవం వల్ల గాని, ప్రాంతీయమైన స్వదేశోపద్రవంవల్లగాని ఏర్పడినవై వుండవచ్చు. కాగా 'వలస' అన్నపదం ఈ ప్రాంతంలో 'పల్లె' లేక 'గ్రామం' అనే అర్థంలో కూడ వాడుకలో ఉన్నట్లుగా తెలుస్తోంది. విజయనగరం జిల్లాలోని గ్రామాలపేర్లలో వలసల సంఖ్య 241. జిల్లాలోని వలసలను, ముందు వచ్చే విశేషణాలను దాదాపుగా పదమూడు రకాలుగా విభజించవచ్చు. ఆయా విశేషణాల వర్గీకరణను ఉదాహరణాత్మకంగా చూపడమే ఈ వ్యాసం లక్ష్యం.

1. దిక్సూచక విశేషణాలు :
   ఉదా. మూలవలస.

2. పరిమాణసూచక విశేషణాలు :
   (అ) దేశ్యవిశేషణాలు
   ఉదా: చినపాలవలస, పెదబట్టివలస, పెద్దవలస.
   (ఆ) అన్యదేశ్యవిశేషణాలు :
   ఉదా బడేవలస, బదేవలస
   హిం.బడా. పెద్ద హిం. బడా+వలస.

3 స్థలసూచక విశేషణాలు :
   ఉదా : కొండలింగాలవలస, గున్నతోటవలస, గోతివలస, చాకిరేవువలస, తోటవలస, మెట్టవలస.

4 గ్రామనామ సూచక విశేషణాలు:
   ఉదా: అడ్డూరువలస, కొండపల్లివలస, చెక్కలి వలస, బూర్జ వలస, బొబ్బిలి వలస, మచ్చెర్ల వలస, మొచ్చెర్ల వలస, రాంపల్ల వలస, వాకాడ వలస.

   ఈ విభాగంలో 'వలస' కు 'పాలెం' లేక పేటాయ గ్రామం అన్న అర్థం కనిపిస్తుంది.

5. కాల సూచక విశేషణాలు:
   ఉదా. కొత్తవలస ఈ పేరుతో ఈ జిల్లాలోని వివిధ మండలాల్లో ఎనిమిది గ్రామాలున్నాయి.

6. జంతు సూచక విశేషణాలు:
   ఉదా: ఏనుగువలస, గేదెవలస.

7. సస్యాది సూచక విశేషణాలు:

ఉదా: కంది వలస, గరికం వలస, పత్తికాయల వలస, పూతిక వలస, బియ్యాల వలస, రెల్లి వలస.

8. వృక్ష సూచక విశేషణాలు:

ఉదా: అంకిల్ల వలస, అంటి వలస, ఇప్పలవలస, కరకవలస, కరాచ బెండ వలస, కొండ కరకవలస, కొండపాల వలస, గంగరేగు వలస, గచ్చల వలస, గుజ్జంగివలస, చింతలవలస, జీడిలవలస, జామమల్లవలస, తెల్లేడువలస, తుమ్మల వలస, నిమ్మలవలస, పనసలవలస, పాల వలస, బీడుకరక వలస, మద్రి వలస, మామిడివలస, రావివలస, వెదుళ్ళవలస, వెలగవలస.

9. వస్తుసూచక విశేషణాలు:

ఉదా: కవిరి వలస, గాదెల వలస, చీపురువలస, సాగల్లవలస, పూసవలస,

10. కులసూచక విశేషణాలు:

ఉదా: కమ్మవలస, గొల్లలవలస, చాకి వలస, పారునివలస.

11. వ్యక్తినామ సూచక విశేషణాలు:
ఇవి రెండు రకాలు:

(అ) పురుష వ్యక్తినామ సూచక విశేషణాలు.

ఉదా: అక్కండొరవలస, అప్పన్న వలస, అమరయ్యవలస, ఈరెయ్యవలస, ఎంబన్నవలస, కన్నపుదొరవలస, కామన్న వలస, కాశీదొరవలస, కొంగవానివలస, గంగదొరవలస, గంగన్నపాలవలస, గజరాయుని వలస, గోపన్న వలస, చిట్టయ్య వలస, చిన్నంరాజువలస, జగ్గదొరవలస, జియ్యమ్మ వలస, తురకనాయుడు వలస, దింతడానికొళ్ళవలస, బూదరాయవలస, నాయుడు వలస, నారాయణప్ప వలస, పకీరువానివలస, పారన్నవలస, పోలయ్య వలస, పోతినాయుడువలస, మారపుదొర వలస, ముత్యాలనాయినివలస, రంగప్పవలస, రామాయమ్మవలస, రాముడువలస, రాయం దొరవలస, నారంనాయుడువలస, శంబన్న వలస, శివశీ వలస, శివ్వందొర వలస, సరయ్య వలస, సోమినాయుడు వలస, సోమాయవలస.

(ఆ) స్త్రీ వ్యక్తినామ సూచక విశేషణాలు.

ఉదా: గంగమ్మవలస, గురమ్మవలస, చల్లమ్మవలస, పాపమ్మవలస, లింగమ్మ వలస, సుభద్రవలస, సుభద్రమ్మవలస.

12. వర్ణసూచక విశేషణాలు:

ఉదా: ఎర్రగుంటవలస, కర్రివలస, గారవలస.

13. సమూహసూచక విశేషణాలు:

ఉదా: మందవలస, మూకవలస.

—0—

దైవచింతన

శ్రీ కందాళ వెంకటనరసింహాచార్య, ఎం. ఏ.,

బాల్యంలో
ఆటపాటలతో
యౌవనప్రాంగణంలో
తరుణుల వేటలో
నడివయస్సులో
భార్యాసుతుల పెంపకములో
వృద్ధాప్యంలో
పిల్లల బాగోగులగూర్చి చింతలో
ఇలా జీవితకాలం
అంతా పూర్తవుతుంది
ఓ జీవుడా!
దైవచింతన
సమయమేది నీకు?

—0—

త్యాగనిరతి!

శ్రీ కనపర్తి రామచంద్రాచార్యులు

కుంతలానికి కాలి
రాలి, బూడిదవుతున్నా-
బ్రతుకు బాధను
భగవంతునికి నివేదిస్తున్నట్లు-
విగ్రహాభిముఖంగా
'ధూమ'రేఖల రూపంలో
పరిమళ పారతురత్తి
పవిత్ర 'పూజాయజ్ఞం'లో
ఒక సమిధవై దగ్ధమౌతున్నావు!

నువ్వంటే-దైవానికి
ఎంత ప్రీతి?
క్షణికమైన నీ జీవితంనుంచి
ధ్వనిస్తుంది ఎంతో నీతి!

పట్టుమని
పదినిమిషాలైనా నిలువవు కాని-
చుట్టూ అలుముకొన్న
కలుషిత వాతావరణాన్ని
సువాసనాభరితం చేస్తున్నావు!

ఎన్నాళ్ళు బ్రతికినా-
నీ ముందు మనిషి ఎంత?
'దుర్వాసనల'తో
విషపూరితం చేస్తున్నాడు సమాజంతా.

అగరువత్తీ!
ఎక్కడ నేర్చావమ్మా ఈ 'త్యాగనిరతి'
తాను కరిగిపోతూ
'వెలుగు'నిచ్చే 'కొవ్వొత్తి'నుండా?

తాను కుమిలి-దాని కోసం
సర్వస్వం త్యాగ మొనర్చే
పవిత్ర స్త్రీ మూర్తినుండా?

ఏదిఏమైనా ఈవిషయంలో మీరంతా
ఒక్కటేన పదుకొన్న అక్కాచెల్లెంద్రే!

—:—



కలగని లేచి మున్ను గలఁగల్గు సమస్తవిధంబు గల్లగాఁ
దలఁచినభంగి మానసపదార్థముచే నిఖిలేంద్రియార్థముల్
బలములఁ గట్టి తత్‌జ్ఞుడు ప్రపంచము లేదనుఁ దన్మనంబుఁ దా
రలముక కట్టుడున్ బుధుల కవ్వల నొండొక భేదమున్నదే!

సాంఖ్యయోగ నిగమ సత్యాతపోదమ
ములు మనోనిరోధమును గడపల
గాఁగ నుండు జలధి కడలిలగాఁగల
నదులభంగి నళినదయనలార.



సమాలోచన 3,4,5,6,7,8,9,10 వార్షిక సంపుటముల వెల వరుసగా 20, 20,12,15,15,15,15,20 రు. లు
ఎం. ఓ. చేసినవారికి ఖర్చులు మేమే భరించి రిజిష్టర్డు పోస్టులో పంపగలము. వి. పి. పద్ధతి లేదు.

— సంపాదకుడు.

అడ్రసు :—
సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి
రిటైర్డు తెలుగు లెక్చరరు, వి. టి. కె. కాలేజి,
6-4-24, ఇన్నీసుపేట (త్యాగరాజనగర్),
రాజమండ్రి-1.

Editor, Printer and Publisher B. Sitharama Sastry, Printed at B. V. & Co., Press, Innispeta, Tyagaraja Nagar, Rajahmundry-1.